సాక్షి
పల్నాడు

ఆదివారం । 24 । సెప్టెంబర్ । 2023



మ్యూజియంలో స్వచ్ఛభారత్

అమరావతి: స్థానిక పురావస్తు మ్యూజియంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రారంభించారు. మ్యూజియం ఇన్‌చార్జి చినబాబు మాట్లాడారు.



రథయాత్రకు విశేష స్పందన

భట్టిప్రోలు: శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి రథయాత్రకు విశేష స్పందన లభించింది. టీటీడీ నుంచి ఏర్పాటు చేసిన రథయాత్ర శనివారం భట్టిప్రోలు చేరుకుంది.



విద్యార్థినుల ర్యాలీ

గుంటూరుఎడ్యుకేషన్ : జేకేసీ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా విద్యార్థినులు అవగాహన ర్యాలీ నిర్వహించారు.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

పల్నాడు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94906 19395 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పెదకూరపాడు	రూ. 565/-	నరసరావుపేట	రూ. 735/-
గురజాల	రూ. 920/-	వినుకొండ	రూ. 1,075/-
మాచెర్ల	రూ.1,095/-	సత్తెనపల్లి	రూ. 950/-
చిలకలూరిపేట	రూ. 980/-		

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

24-09-2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

పాలక మండలికి దరఖాస్తు చేసుకోండి

అమరావతి: అమరావతిలోని అమరేశ్వరస్వామి దేవస్థానం వ్యవస్థాపకేతర పాలకమండలి సభ్యుల నియామకం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపీనాథశర్మ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాలకమండలి సభ్యత్వంపై ఆసక్తి ఉన్నవారు వచ్చేనెల 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసేవారు తప్పనిసరిగా హిందువులై ఉండాలన్నారు. మిగిలిన వివరాలకు దేవాలయ కార్యాలయంలో పని వేళలలో సంప్రదించాలన్నారు.

నేడు తెనాలికి వందేభారత్ రైలు

తెనాలిరూరల్: వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. చెన్నై-విజయవాడ వందే భారత్ రైలుకు తెనాలిలో హాల్ట్ కల్పించారు. ఈ నేపథ్యంలో రైలుకు స్వాగతం పలికేందుకు అధికారులు ఏర్పాట్లుచేశారు. తెనాలి రైల్వేస్టేషన్‌లో ఆదివారం ఉదయం 11.40 గంటలకు వేడుకలు ప్రారంభమవుతాయని స్టేషన్‌మేనేజర్ టీవీ రమణ శనివారం తెలిపారు. ప్రజలందరూ వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

జిల్లాలో ఆశాజనకంగా వర్షం




నరసరావుపేట: నరసరావుపేటలో శుక్ర, శని వారాలలో వర్షం కురిసింది. మెట్ట పంటకు కావాల్సిన వర్షం కురిసిందని రైతులు తెలియజేస్తున్నారు. నరసరావుపేటలో ఈనెల మొత్తంపై 12.77 సెం.మీ వర్షం కురవాల్సి ఉండగా ఇప్పటివరకు 10.94 సెంటీ మీటర్ల వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో వర్షం కురిసింది. జిల్లాలోని 28 మండలాలకుగాను 16 మండలాల్లో ఈనెల సాధారణ వర్షపాతం మించి నమోదైంది.

నేటి నుంచి నృసింహుని పవిత్రోత్సవాలు



మంగళగిరి : శ్రీలక్ష్మీ నృసింహస్వామి పవిత్రోత్సవాలు ఆదివారం ఉదయం అకల్మష హోమంతో ప్రారంభం కానున్నట్లు ఆలయ ఈఓ రామకోటి రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేరోజు సాయంత్రం విష్వక్సేనారాధన, అఖండ దీపారాధన, ఋత్విగ్వరణం, నవ కుంభారోహణ పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 25, 26వ తేదీల్లో ప్రత్యేక పూజలు, పవిత్ర సమర్పణ నిర్వహించి చివరి రోజు 27వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు శ్వేత పుష్పాలంకార రథ గ్రామోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి పవిత్రోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

సాగునీటి సమాచారం



తాడేపల్లిరూరల్(దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 4513 క్యూసెక్కులు విడుదల చేశారు. బ్యాంక్ కెనాల్‌కు 916, తూర్పు కెనాల్‌కు 90, పశ్చిమ కెనాల్‌కు 57, నిజాంపట్నం కాలువకు 65, కొమ్మమూరు కాల్వకు 2680 క్యూసెక్కులు విడుదల చేశారు.

పొలం బాటకు కొత్త కళ



ఈపూరు మండలంలో డొంక రోడ్డుకు గ్రావెల్ తోలుతున్న దృశ్యం(ఫైల్)

- డొంక రోడ్లు అభివృద్ధి చేస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు
- సుమారు రూ.2 కోట్ల సొంత నిధులతో మిషనరీ ఏర్పాటు
- 86 గ్రామాల్లో 435 కిలోమీటర్ల మేర రోడ్ల మరమ్మతులు

సాక్షి, నరసరావుపేట: పంట ఉత్పత్తుల రవాణాకు ఎంతో కీలకమైన డొంక రోడ్ల అభివృద్ధికి నరసరావుపేట లోక్‌సభ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు నడుం బిగించారు. జిల్లాలో రైతులు పొలాలకు వెళ్లే డొంక రోడ్లు ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోక ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామాల్లో పర్యటనకు వెళ్లినప్పుడల్లా.. "మా గ్రామాల్లోని పొలాలకు వెళ్లే రోడ్లు బాగోలేదు, పక్క గ్రామాలకు పోయే డొంకలు పొదలతో మూసుకుపోయి తీవ్ర ఇబ్బంది కల్గుతుంది.. వీటిని బాగుచేయించండి" అంటూ ఆయా గ్రామాల రైతులు, నాయకులు, గ్రామస్తుల నుంచి వస్తున్న విన్నపాల మేరకు నరసరావుపేట ఎంపీ డొంకల అభివృద్ధి దిశగా నిర్ణయం తీసుకున్నారు. దీంతో పల్నాట గ్రామాల్లోని మట్టి రోడ్లు అభివృద్ధి పథం పట్టడంతో కొత్త కళ సంతరించుకుంది. రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సొంత ఖర్చులతో యంత్రాలు ఏర్పాటు చేసి

ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు తన సొంత నిధులతో ఆయా గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి అవసరమైన.. క్రేన్, జేసీబీ, టిప్పర్, రోలర్ వంటి యంత్రాలను పంపించారు. స్థానిక నాయకులు, రైతుల సహకారం తీసుకుని రోడ్ల అభివృద్ధి చేపట్టడం మొదలు పెట్టారు. ఈ యంత్రాలను ఉపయోగించుకుంటూ.. ప్రధాన డొంకలు, పొలాల రోడ్లలో ముళ్ల పొదలను, చెట్లను శుభ్రం చేసుకోవడం, అలాగే లభ్యతను బట్టి మట్టిని తరలించుకుని రోడ్లను ఎంతో సుందరంగా, ఉపయుక్తంగా అభివృద్ధి చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని చాలా గ్రామాల్లోని రోడ్లు మరమ్మతులు పూర్తయ్యాయి.. రైతులు వారి సామగ్రిని, ఎరువులను పొలాలకు తరలించేందుకు తేలిక అయ్యింది.

86 గ్రామాలు..435 కి.మీ ...

గతేడాది నవంబర్‌లో ఈ కార్యక్రమానికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు శ్రీకారం చుట్టారు. గత పదినెలలుగా జరుగుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని తన సిబ్బందితో ఎప్పటికప్పుడు ఆయా గ్రామాల రైతులు, నాయకులు సమన్వయం చేయిస్తూ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా ఎంపీ చూసుకున్నారు. మరమ్మతులు అవసరమైన డొంకకు సంబంధించిన రైతులతో మాట్లాడి, ఆయా పంచాయతీల నుంచి తీర్మానాలు సేకరించారు. వెంటనే ఆయా గ్రామాలకు యంత్రాలను పంపించి రోడ్లను బాగు చేస్తారు. ఈ విధంగా ఏడు నియోజకవర్గాల్లో 86గ్రామాల్లో మొత్తం 435 కి.మీటర్ల మేర గ్రామాల్లోని రోడ్ల అభివృద్ధి చేపట్టారు. కార్యక్రమానికిగాను ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు రూ.2 కోట్లు తన సొంత నిధులు వెచ్చించారు, వీటితో పాటుగా గ్రామస్తులు, నాయకులు వారి సహకారాన్ని అందించారు.

రైతులకు ఎంతో మేలు..



పల్లె ప్రజలకు రాకపోకలు సులువుగా మార్చేందుకు ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. డొంకల అభివృద్ధి రైతులకు ఎంతో మేలు చేస్తుంది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కావడంతో ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని తాత్కాలికంగా ఆపాం. మరో రెండు నెలల్లో ఈ కార్యక్రమాన్ని తిరిగి పునః ప్రారంభిస్తాం.

-లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీ

10 ఏళ్లుగా ఇబ్బందిపడ్డాం..



మా గ్రామంలో ప్రధానమైన డొంక పదేళ్లుగా మరమ్మతులకు నోచుకోలేదు. ముఖ్యంగా పొలానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, మందులు రవాణా కష్టతరమైంది. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు చొరవతో మా డొంక అభివృద్ధి జరిగి రైతులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంది.

- కేతినేని అంకారావు, రైతు, పెదకొండాయపాలెం, ఈపూరు మండలం


• గణనాథునికి ధనసేవ



వినుకొండ పట్టణం రంగనాయకస్వామి గుడి వద్ద బంగారు కొట్ల సెంటర్‌లో ఏర్పాటు చేసిన 14 అడుగుల భారీ గణనాథుడు విగ్రహానికి రూ.15లక్షల కరెన్సీతో అలంకరించి ధనసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. 108 మంది మహిళలు లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. అనంతరం విగ్రహదాత బండి మాధవకృష్ణను విగ్రహ కమిటీ ఘనంగా సత్కరించింది. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో టి.మోహన్‌రావు, శ్రీరాం రాధాకృష్ణ, ఊటుకూరి శేషు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

– వినుకొండ(నూజెండ్ల)

లక్ష్మీగణపతి



మండలంలోని గణేష్ మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నిత్యం స్వామి వారిని విశేషంగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేస్తున్నారు. నకరికల్లులోని చౌత్రా సెంటర్‌లో గల శ్రీ విఘ్నేశ్వర మండపంలో స్వామివారిని రూ.8 లక్షల నగదుతో లక్ష్మీ గణపతిగా అలంకరించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. విశేష అలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించారు.

– నకరికల్లు

పారిశ్రామిక అభివృద్ధితోనే ఉపాధి కల్పన సాధ్యం

పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో డీఆర్వో వినాయకం



సమావేశంలో పాల్గొన్న డీఆర్వో వినాయకం, కమిటీ సభ్యులు

నరసరావుపేట: జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధితోనే ఉపాధి కల్పన సాధ్యమౌతుందని జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) కె.వినాయకం పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో శనివారం నిర్వహించిన జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. పరిశ్రమలు ప్రారంభించాలనుకునే నిజమైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. దీనికిగాను పారిశ్రామిక అభివృద్ధి విధానం 2020-23ను పక్కాగా అమలుచేయాలని కోరారు. పారిశ్రామిక విధానం 2015-20, 2020-23, ప్రధానమంత్రి ఉపాధి హామీ పథకం (పీఎంఈజీపీ), సూక్ష్మ చిన్న సంస్థలు, క్లస్టర్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్, జిల్లా పారిశ్రామిక పార్కులో ప్లాట్ల కేటాయింపు పథకాల కింద ప్రోత్సాహకాలు, ఆర్థికసాయం అందజేసి పారిశ్రామిక వృద్ధిని సాధించాలన్నారు. నూతన పారిశ్రామిక అభివృద్ధి విధానం 2023-27 గురించి వివరించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ అనుమతుల పురోగతి గురించి చర్చిస్తూ ఈ మాసంలో 129 దరఖాస్తులకుగాను 100 ఆమోదించబడ్డాయన్నారు. పారిశ్రామిక అభివృద్ధి విధానం 2020-23 కింద బ్యాంకుల నుంచి ఆర్థికసాయంతో రవాణా వాహనాలు కొనుగోలు చేసిన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు మూలధన పెట్టుబడి రాయితీకి సంబంధించి అందుకున్న 15 దరఖాస్తులను కమిటీ ఆమోదించింది. 2015 నుంచి 2023 వరకు ఆమోదించిన దరఖాస్తుల వివరాలను వివరించారు. మూలధన పెట్టుబడి రాయితీ కింద 16మంది లబ్ధిదారులకుగాను ఎస్సీ తొమ్మిది మందికి రూ.92,81,353, ఎస్టీలు ఆరుగురికి రూ.43,92,908 లబ్ధి చేకూరింది. విద్యుత్ రాయితీ ఐదుగురికి రూ.8,79,450, వడ్డీ రాయితీ ఆరుగురికి రూ.18,39,300, సేల్స్ టాక్స్ రాయితీ కింద ఒకరికి రూ.50,22,662లతో మొత్తం 28మందికి రూ.2,34,15,673 లబ్ధి చేకూరిందన్నారు. ప్రధానమంత్రి ఉపాధి హామీ పథకం ద్వారా బ్యాంకులు 103 దరఖాస్తులు ఆమోదించాయన్నారు. ఇంకనూ 193 పెండింగ్‌లో ఉన్నాయని, 38 గ్రౌండింగ్ అయ్యాయని కమిటీ తెలిపింది. బ్యాంకు అధికారులు అనుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి నూతన పారిశ్రామిక అభివృద్ధి విధానం 2023-27 గురించి వివరించాలని సభ్యులకు సూచించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పి.వెంకటేశ్వరరావు, డీపీవో ఎం.వి.విజయభాస్కరరెడ్డి, పల్నాడు జిల్లా అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాసరెడ్డి, ఆర్‌టీవో టి.పరంధామరెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, డీఐఎ, సిక్కి కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

అపార్టుమెంట్ పైనుంచి పడి బాలుడి మృతి



సంగన మహేష్‌రెడ్డి (ఫైల్)

నరసరావుపేటటౌన్: అపార్ట్‌మెంట్ మూడో అంతస్తు నుంచి బాలుడు పడి మృతి చెందిన సంఘటన శనివారం పట్టణంలో చోటుచేసుకుంది. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాష్‌నగర్‌లోని విజయ అపార్ట్‌మెంట్ మూడో అంతస్తులో సంగన మస్తాన్‌రెడ్డి నివాసం ఉంటున్నారు. ఆయన కుమారుడు మహేష్‌రెడ్డి(8) ఆడుకుంటూ మూడో అంతస్తు నుంచి కిందపడ్డాడు. సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ బాలుడిని సమీపంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.4,000, గరిష్ట ధర రూ.5,600, మోడల్ ధర రూ.4,800 వరకు పలికింది.

మహాత్మాజ్యోతిబాఫూలే ఆం.ప్ర వెనుకబడిన తరగతుల సంక్షేమగురుకుల పాఠశాలలు, బాపట్ల జిల్లా.

టెండరు ప్రకటన

Rc.No:101/Tenders/MJPAPBCWRS-BPT/2023-2024 Dt:24-09-2023

బాపట్ల జిల్లాలోని 3 గురుకుల పాఠశాలలకు 2023-24 విద్యా సంవత్సరమునకు ఈ దిగువ వివరించిన వస్తు సామగ్రి ప్రతి పాఠశాలకు సరఫరా చేయుటకు అమ్మకపు లైసెన్స్ కలిగిన వారి నుండి మాత్రమే ప్రతి విద్యాలయానికి విడివిడిగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1 కూరగాయలు	(EMD: 25,000/-)	Application Fee Rs. 500/-
2 పండ్లు	(EMD: 15,000/-)	Application Fee Rs. 500/-
3 పాలు	(EMD: 15,000/-)	Application Fee Rs. 500/-
4 కోడిగ్రుడ్లు	(EMD: 15,000/-)	Application Fee Rs. 500/-
5 చికెన్	(EMD: 15,000/-)	Application Fee Rs. 500/-
6 ఆఫీస్ స్టేషనరి	(EMD: 50,000/-)	Application Fee Rs. 1000/-
	(మూడు విద్యాలయాలకు కలిపి ఒక్కరే)	


టెండర్ ఫారములు మరియు షరతులతో కూడిన ఫారములు ఆయా పాఠశాలలలో ది.25-09-2023 నుండి ది.04-10-2023 వరకు అన్ని పాఠశాలల పని దినములలో ఉదయం గం:10.30 నుండి సాయంత్రం గం:5.00 మధ్య లభించును. పూర్తి చేసిన టెండర్ ఫారములు సమర్పించుటకు చివరి తేది 05-10-2023 సాయంత్రం గం:5.00 లోపు వచ్చిన టెండర్ ఫారములు (నిర్ణీత E.M.D జతచేసినవి) మాత్రమే అంగీకరించబడును. సాయంత్రం గం:5.00 లకు బాక్స్ సీలు చేయబడును. తరువాత వచ్చిన టెండర్లు తిరస్కరించబడును. ఏ పాఠశాలకు సంబంధించిన టెండర్ ఫారములు ఆయా పాఠశాల యందే లభించును. జిల్లాలో ఉన్న 3 గురుకుల పాఠశాలలు 1)నిజాంపట్నం (బాలురు), Cell : 08648-257972, 2)కొత్తూరు (బాలికలు), Cell:6304999247, 3)వేటపాలెం (బాలురు), Cell:8500677888 E.M.D ని పైన తెలియజేసిన విధముగా ఆయా ప్రిన్సిపాల్ పేరు మీద DD తీసి టెండర్ ఫారముకు జతపరచవలెను.

టెండర్లు రద్దు చేయుటకు మరియు తేదీలు మార్చుటకు ఛైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ వారికు పూర్తి అధికారములు కలవు.

Yadam Nagamalleswara Rao, District Convenor & Grade-I Principal
MJP AP BCWR School & Junior College (Boys)
Nizampatnam - 522 314, Bapatla Dist.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 524.80 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 11,858, ఎస్ఎల్‌బీసీకి 1,800 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 853.50 అడుగుల వద్ద ఉంది.



లడ్డూ ప్రసాదం రూ.12.81లక్షలు



లడ్డూప్రసాదాన్ని వేలంలో దక్కించుకున్న బత్తుల రామారావు

నకరికల్లు: పల్నాడు జిల్లా దేచవరం గ్రామంలోని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని లడ్డూ ప్రసాదాన్ని రూ.12,81,000లకు బత్తుల రామారావు దక్కించుకున్నారు. గ్రామంలోని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర ప్రతిమ వద్ద 51 కేజీల లడ్డూప్రసాదాన్ని అలంకరించారు. శనివారం నిమజ్జనం సందర్భంగా స్వామివారి లడ్డూప్రసాదానికి ఉమ్మడి వేలం నిర్వహించారు. సుమారు 5గంటలపాటు ఉత్కంఠభరితంగా సాగింది. మొత్తం 10 మంది పోటీలో పాల్గొనగా ప్రధానంగా ముగ్గురి మధ్య పోటీ సాగింది. ఉత్కంఠభరితంగా సాగిన వినాయకుని లడ్డూప్రసాదం ఉమ్మడి వేలంలో బత్తుల రామారావు రూ.12.81లక్షలకు దక్కించుకున్నారు. కాగా ఇదే మండపం వద్ద లడ్డూప్రసాదాన్ని గతేడాది రూ.5.16లక్షలకు పాడడం మరో విశేషం. భక్తసంఘం వారు మాట్లాడుతూ లడ్డూప్రసాదం వేలంలో వచ్చిన మొత్తాన్ని ఈ ఏడాది ఉత్సవ ఖర్చులు మినహాయించి మిగిలిన మొత్తాన్ని స్వామివారి ప్రయోజనానికి వినియోగిస్తామని తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చిలకలూరిపేట బ్రాంచి, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా

ఇ-వేలం ద్వారా వాహనం అమ్మకం

రుణగ్రహీత పేరు	వాహనము మోడల్	వాహనము నెం.	రిజర్వు ధర & ధరావత్తు
[illegible]	Maruthi, Wagonar ZXI Petrol-2020	AP 39 FC 1717	రూ.3,60,000/- రూ.36,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 09-10-2023, సమయం ఉ. 12.00 గం.ల నుండి మధ్యాహ్నం గం.01.00 వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది & సమయం : 07-10-2023, సా. 04.00 గం.ల వరకు

[illegible] 98496 43734 & [illegible] : 99663 98649. [illegible] EMD [illegible] Demand Draft [illegible]

తేది : 22.09.2023 ప్రదేశం: చిలకలూరిపేట
సం/- అధీకృత అధికారి, SBI, చిలకలూరిపేట బ్రాంచి

వినాయకుడి లడ్డూ రూ.1.05 లక్షలు

దాచేపల్లి: మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద లడ్డూ వేలం శనివారం నిర్వహించారు. పది కిలోల లడ్డూని రూ.1.05 లక్షలకు గ్రామానికి చెందిన అన్నపురెడ్డి నరేంద్రరెడ్డి దక్కించుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేశారు.

రేపల్లె పురపాలక సంఘము

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు

రేపల్లె పురపాలక సంఘములో సాధారణ నిధుల నుండి 32 పనులు, 15వ ఆర్థిక సంఘ నిధుల నుండి 1పన్ను, MPLADS(RS) నిధుల నుండి 1పన్ను ఇ ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్లాట్ ఫామ్‌పై టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు టెండర్లు సంబంధించిన వివరములు www.apeprocurement.gov.in వెబ్‌సైట్ నందు చూడవచ్చును.

ఎస్టిమేట్ విలువ	: రూ.148.60 లక్షలు
బిడ్ డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ ప్రారంభం తేది	: ది.23.09.2023 సా॥ గం॥ 03.00ల నుండి
బిడ్ డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ ముగింపు తేది	: ది.07.10.2023 సా॥ గం॥ 03.00ల వరకు
బిడ్ దాఖలు ముగింపు తేది	: ది.07.10.2023 సా॥ గం॥ 03.30ల వరకు
బిడ్ ఓపెన్ చేయు తేది	: ది.07.10.2023 సా॥ గం॥ 04.00ల నుండి

(ఆర్.ఓ.సి.నెం.891/2014/ఇ1) (ఆర్.ఓ.సి.నెం.156/2021/ఇ1) (ఆర్.ఓ.సి.నెం.423/2022/ఇ1)

కమీషనరు, రేపల్లె పురపాలక సంఘం.

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ.ఆర్.ఎం బ్రాంచ్, గవర్నర్‌పేట, విజయవాడ-520002
ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో [illegible]

ఇ-వేలం తేది & సమయం: 09-10-2023, ఉ. 10.30 గం.లకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 07.10.2023 సాయంత్రం గం. 4.30 నిమి లోపు

[illegible]

వెబ్‌సైట్ www.canarabank.com ఫోన్: 8331011695 [illegible]

తేది: 21.09.2023, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

నరసరావుపేట రూరల్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నరసరావుపేట నియోజకవర్గ స్థాయి ఎంపిక పోటీలు ఈనెల 25, 26 తేదీలలో లింగంగుంట్ల శంకర భారతీపురం జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్టు పోటీల నియోజకవర్గ కో ఆర్డినేటర్ జి.రూనీస్ రాణి శనివారం తెలిపారు. అండర్-14, 17 బాల, బాలికల విభాగాల్లో మండలస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈపోటీలలో పాల్గొంటారని తెలిపారు.

రేపటి నుంచి క్రీడాకారుల ఎంపికలు

ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, యోగా, అథ్లెటిక్స్, బాడ్మింటన్, బాల్‌బాడ్మింటన్ విభాగాల్లో పోటీలు ఉంటాయని వివరించారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

దాచేపల్లిలో ఘర్షణ.. పలువురికి గాయాలు

దాచేపల్లి: వినాయకుడి విగ్రహాలు నిమజ్జనం సందర్భంగా దాచేపల్లిలో శుక్రవారం రాత్రి ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో రెండు వర్గాలకు చెందిన వారిలో పలువురు గాయపడ్డారు. కారంపూడి రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని ఊరేగింపునకు రెడ్ల బజార్‌కి తీసుకెళ్లారు. ఈ బజార్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి జనసేన జెండాలు పెట్టి హంగామా సృష్టించారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న తాటిపర్తి నరేంద్రరెడ్డి, వైఎస్సార్ విగ్రహంపై జనసేన జెండాలు తొలగించాలని కోరటంతో అతడిపై దాడికి దిగి గాయపరిచారు. ఘటనకు సమీపంలో ఉన్న కొంతమంది ముస్లిం యువకులు విగ్రహం వద్దకు రావటంతో వారిపై రాళ్ల దాడి చేయటంతో సయ్యద్ జావీద్ కంటి వద్ద బలమైన గాయం కాగా మహ్మద్ హుసేన్, షేక్ సుభానీ, షేక్ మస్తాన్‌వలి గాయపడ్డారు. ఇరు వర్గాల వారు పరస్పరం రాళ్లు రువ్వుకోవటంతో పలువురు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. ఒక వర్గం వారు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా మరో వర్గం వారు కారంపూడి రోడ్డు వద్ద హైవేపై ధర్నాకు దిగారు. సుమారుగా గంటన్నరపాటు ట్రాఫిక్ నిలిచింది. పోలీసులు ఆందోళనకారులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు. ఘర్షణలో ఎవరెవరు పాల్గొనారని తెలుసుకునేందుకు పోలీసులు సీసీ టీవీ పుటేజ్‌లను పరిశీలిస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నరసరావుపేట మెయిన్ బ్రాంచి
బ్యాంక్ స్ట్రీట్, అరండల్‌పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601. ఫోన్: 08647-225195, 222047

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన. [illegible] ది.27-10-2023 [illegible]

1) రుణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు): శ్రీ నవ ఖాజావలి, [illegible] తేదీనాటికి చెల్లించవలసిన బకాయిసొమ్ము: రూ.28,88,896/- [illegible]
స్థిరాస్తి యొక్క వివరములు
డాక్యుమెంట్ నెం.16019/2020. గుంటూరు జిల్లా, నరసరావుపేట [illegible] నెం.10, డి.నెం.312 నందు 103.61 చ॥గ॥ [illegible] ఎఫ్ఎఫ్-474.62 చ॥అ॥ [illegible]
రిజర్వుధర: రూ.42,73,000/- బయానా: రూ.4,27,300/- బిడ్ పెంపుదల: రూ.42,730/-

2) రుణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు): 1) శ్రీ వసుపులేటి [illegible] 11-17-32, రామిరెడ్డిపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601. [illegible] 22-09-2023 [illegible] రూ.12,27,502.36 [illegible]
స్థిరాస్తి యొక్క వివరములు
డాక్యుమెంట్ నెం.8817/2005. [illegible]
రిజర్వుధర: రూ.17,36,000/- బయానా: రూ.1,73,600/- బిడ్ పెంపుదల: రూ.17,360/-

3) రుణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు): 1) శ్రీ దేశిరెడ్డి [illegible] 22-09-2023 [illegible]
స్థిరాస్తి యొక్క వివరములు
[illegible]
రిజర్వుధర: రూ.19,64,000/- బయానా: రూ.1,96,400/- బిడ్ పెంపుదల: రూ.19,640/-

ఇ-వేలం తేది మరియు సమయం : 27.10.2023, ఉ॥ 12-00 గం॥ల నుండి సా॥ 5-00 గం॥ల వరకు (10 నిమిషాల అపరిమిత స్వయం పొడిగింపులతో) ఇ-వేలం వెబ్‌సైట్: www.mstcecommerce.com

[illegible] www.unionbankofindia.co.in [illegible]

తేది: 21-09-2023, ప్రదేశం: నరసరావుపేట
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION
[illegible]

COACHING
[illegible]

REAL ESTATE
[illegible]

COMMERCIAL SALE
Commercial Property for Sale Land Building 1428 Sq.yds 24500 Builtup Area at Saidabad,Hyd. Rent getting 5 Lakhs. Ph: 9849090098

FLAT FOR SALE
[illegible]

PLOT FOR SALE
[illegible]

OLD BUILDINGS
[illegible]

TO-LET
[illegible]

HOUSE FOR SALE
[illegible]

LAND FOR SALE
[illegible]

LEASE / SALE
[illegible]

VILLA FOR SALE
Super Premium Villas for Sale Beside CM Residence, Tadepalli, AP. 444 Sq.Yards. 8500 Sft with 4 Car Parking. West Facing. Ph : 93953 62464, 94901 96474

SERVICES
[illegible]

వర్కింగ్ పార్ట్‌నర్స్ కావలెను
రెస్టారెంట్, స్వీట్‌షాప్ మరియు బేకరీలకు
[illegible]
సెల్ : 84650 86666

BUSINESS OFFER
[illegible]

GOLD FINANCE
[illegible]

HOMECARE SERVICE
[illegible]

HEALTH CARE
[illegible]

MARRIAGE BEURO
[illegible]

CONSULTANCY
[illegible]

BOREWELLS
[illegible]

OLDAGE HOME
[illegible]

PEST CONTROL
[illegible] ISO 9001-2015 [illegible] 8978672824, 9848131213

TOURS & TRAVELS
[illegible]

WANTED
[illegible]

Required Collection Field Executives for Banks collection. Fixed Salary + allowance + incentives. Location: Vijayawada, Guntur, Tenali, Narsaraopet, Piduguralla, Mangalagiri, Gannavaram, Nuziveedu, Ibrahimpatnam. ✆ 73820 14052

Wanted Reporters in Each Mandal. All The Districts, Immediate Appointment @ swathi news. Ph : 7997733373

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
[illegible]